


నేటి దినపత్రిక

# సూర్య

## గుంటూరు పల్నాడు

www.suryaa.com

మంగళవారం 17 ఫిబ్రవరి 2026 - పేజీలు 10




# పరాన్న జీవిని నులిమేద్దాం

- నేడు నులిపురుగుల నివారణ దినోత్సవం
- ఏర్పాట్లు పూర్తి చేసిన వైద్య,విద్యాశాఖలు
- పల్నాడు జిల్లాలో 4,94,845 విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీకి సిద్ధం

పల్నాడు జిల్లా వైద్యాధికారి డా. బి.రవి

సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : ప్రేగుల్లో చేరి పోషకాహారాన్ని స్వీకరించి, తను ఎదిగి బాల్యాన్ని ఎదగనీయకుండా చేసే పరాన్న జీవే ఒంటికి హాని కలిగించే నులిపురుగు. కంటికి కనిపించని శత్రువు. అనేక అనారోగ్య కారకాలకు కారణమయ్యే ఈ నులిపురుగు నివారణకు జిల్లా వ్యాప్తంగాఈ నేడు అన్ని అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు, జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్, డిగ్రీ, బీటెక్, ఐటీఐ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న పిల్లలందరికి

**నులి పురుగుల వ్యాప్తి ఇలా..**

"నులి పురుగులు కలుషిత ఆహారం, ఈగలు వాలిన తినుబండారాలు, దుమ్ము, ధూళి పడిన పదార్థాలు తినడం వలన వ్యాపిస్తాయి. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడు ద్వారా, కాళ్లకు చెప్పులు లేకుండా మరుగుదొడ్డికి వెళ్లడం ద్వారా కూడా వచ్చే అవకాశం ఉంది. ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు, వంట సరుకులు శుభ్రమైన నీటితో కడగకపోవడం వలన, భోజనం వండేవారు, వడ్డించేవారు తినేముందు, తిన్న తరువాత చేతులు శుభ్రంగా కడుక్కోకపోవడం వల్ల, చేతివేళ్ల గోర్లు ఉండటం వల్ల కూడా వచ్చే అవకాశం ఉంది. వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం వల్ల, ఇంటి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం వల్ల పిల్లలు అందులో ఆడుకోవటం వల్ల అందులోని నులిపురుగుల లార్వాలు జీర్ణకోశంలోకి ప్రవేశించడం వలన వచ్చే అవకాశం ఉంది."

03



ప్రకృతి సాగు ఉత్పత్తులను పరిశీలించిన

# బిల్ గేట్స్

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** అమెరికాకు చెందిన గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ సోమవారం ఉండవల్లి లోని వ్యవసాయ క్షేత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి పరిశీలించారు. రాష్ట్రం వ్యవసాయ రంగంలో అవలంబిస్తున్న ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్‌తో సహా ఇతర సాంకేతిక విధానాలను గురించి అధికారుల నడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ల పనితీరును పంట పొలాల్లో వెళ్లి స్వయంగా పరిశీలించారు. వ్యవసాయ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టెక్నాలజీని ఆయన అభినందించారు. అనంతరం రైతులతో కలిసి చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం అవసరమైన సాంకేతిక సహాయాన్ని తీసుకుంటా మన్నారు. అంతకుముందు వారికి మహిళలు స్వాగతం పలికారు. బిల్ గేట్స్ కు స్థానిక వంటల రుచులను చూపించారు.

## అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

**నగర కమిషనర్ కె.మయూర్ అశోక్**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో వార్డ్ ల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, పనుల వేగవంతంకు ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు సమన్వయంతో ఉండాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులతో సంయుక్త సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత ఏఈల వారీగా ప్రతి వార్డ్ పరిధిలో జరుగుతున్న, పెండింగ్ లో ఉన్నఅభివృద్ధి పనులను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ

## గాంధీ పార్క్‌ని అన్ని రకాల వసతులతో సమగ్రంగా అభివృద్ధి చేద్దాం



- నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరపాలక సంస్థ గాంధీ పార్క్ ని అన్ని రకాల వసతులతో సమగ్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని, పార్క్ లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రస్తుతం టికెట్ల విక్రయాల ద్వారా వస్తున్న ఆదాయాలు,

మిగతా 3లో



## పీజీఆర్ఎస్‌కు 217 అర్జీలు

- అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు
- జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి

గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్: కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో (పీజీఆర్ఎస్) రెవెన్యూ, నాన్ రెవెన్యూ అంశాలకు సంబంధించి ప్రజలు 217 అర్జీలను అందించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, జిల్లా పరిషత్ సీఈవో వి జ్యోతి బసు, డ్వామా పీడీ శంకర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని పరిశీలించి పరిష్కరించాల్సిందిగా సంబంధిత శాఖ అధికారులకు అందించారు. పీజీఆర్ఎస్ లోని రెవెన్యూ క్లినిక్ లో జిల్లా లోని 18 మండలాల తహసీల్దార్లు రెవెన్యూ అంశాల అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ స్థాయిలో జరిగిన పీ.జీ.ఆర్ఎస్ కు 217 అర్జీలు, తెనాలి డివిజన్ స్థాయికి సంబంధించి 12, గుంటూరు డివిజన్ స్థాయికిసంబంధించి 9, నగర పాలక సంస్థలు, మున్సిపాలిటీలకు 53 అర్జీలు మొత్తం జిల్లాలో 291 అర్జీలు అందాయి. ప్రజలు అందించిన అర్జీలను సత్వరమే

మిగతా 3

# పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేసిన చేసిన స్ఫూర్తి ఫౌండేషన్

**– విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి**



**గుంటూరు కలెక్టర్ మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు శాసనమండలి సభ్యులు, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించి, ఉన్నత చదువులకు చక్కని బాటను ఏర్పరచుకోవాలని పిలుపునిచ్చారు. స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన "పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన మెటీరియల్" పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి శ్రీకారం చుట్టారు. సోమవారం బ్రాడీపేటలోని బండ్లమూడి హనుమాయమ్మ పాఠశాలలో స్థానిక కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ మనతో పాటు మన సాటి వారు కూడా ఎదిగినప్పుడే మనం నిజమైన అభివృద్ధి సాధించినట్లు అని వ్యాఖ్యానించారు. అందుకే ప్రతి ఒక్కరూ సమాజం పట్ల పూర్తి సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని ఆయన కోరారు. ప్రత్యేకించి పేద విద్యార్థుల చదువుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో చొరవ చూపాలని సూచించారు. ఎందుకంటే విద్యతోనే పేదరిక నిర్మూలన పూర్తిగా సాధ్యపడుతుందని ఆయన స్పష్టం చేశారు. అందరూ విద్యావంతులై అత్యున్నత శిఖరాలు అధిరోహిస్తే.. సమాజంలో పేదరికం దానంతటదే మటుమాయం అవుతుందని ఆయన వెల్లడించారు. అందుకే పేదరికం చదువుకు ఆటంకం కారాదన్న ఆశయంతో స్ఫూర్తి ఫౌండేషన్ ఏర్పాటు చేసి తద్వారా పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నట్లు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బత్తుల దేవానంద్, గీతా మందిరం చైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, కార్పొరేటర్ షేక్ రోషన్, స్ఫూర్తి ప్రతినిధులు కంజుల సత్యనారాయణరెడ్డి, జ్వాలా, పార్టీ నేతలు విజయ మాధవి, విజయమ్మ, సత్యవతి, వెంకాయమ్మ, ఆలా కిరణ్, పరసా కృష్ణారావు, ఒర్సు శ్రీనివాసరావు, బైరెడ్డి రవీంద్రారెడ్డి, మన్నేపల్లి హనుమంతరావు, అరవ తిమ్మరాజు, సింగు నరసింహారావు, భాగ్యారావు, రెడ్డి కోటేశ్వరరావు, నారాయణ, చిన్న, నాగం కాశీ విశ్వనాథం, నవీన్, శంకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే జిల్లా వ్యాప్తంగా
# డీ వార్మింగ్ డే

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం (డీ వార్మింగ్ డే)ను ఈ నెల 17వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంపై సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో 17వ తేదీన ఉచితంగా ఇవ్వబడే అల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్ర ద్వారా నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించవచ్చన్నారు. గుంటూరు జిల్లాలో గల 1 నుండి 19 సంవత్సరం గల బాల బాలికలకు సుమారు 471937మందికి మాత్రలు వేయడం జరుగుతుందని చెప్పారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమము రోజున డీవార్మింగ్ జరగని ఏపిల్లలకు ఫిబ్రవరి 24వ తేదీన జరిగే మాప్-అప్ రోజున అల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్రను వేయాలని తెలిపారు.

**వయస్సు వారి డోసుల వివరాలు..**

1 సంవత్సరం నుండి 2 సంవత్సరములు వయస్సు గల పిల్లలకు సగము మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలి 2 నుండి 3 సంవత్సరములు వయసు గల పిల్లలకు పూర్తి మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలి. 3 నుండి 19 సంవత్సరము వయసు గల వారికి పూర్తి మాత్రను చప్పరించేటట్లు చూడాలి. మధ్యాహ్నం భోజనం చేసిన అర గంట తరవాత మాత్రలను వేయాలి. నులిపురుగులు ఉంటే పోషకాహార లోపం, శారీరక, మానసిక ఎదుగుదల లోపాలు కలుగుతాయని చెప్పారు. రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి రుగ్మతలు ఉంటాయన్నారు.

# జగనన్న కాలనీలో స్థలం లేని పట్టాలను క్యాన్సిల్ చేయండి

**బీజేపీ జనతా వారధి కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతి**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ "జనతా వారధి" కార్యక్రమంను సోమవారం గుంటూరు జిల్లా కలెక్టరేట్లో, బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకురి తిరుపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 2019 – 2024 మధ్యన, పేదలకు జగనన్న ఇళ్ల పట్టాలు, అనే కార్యక్రమం చేపట్టి, లేఅవుట్లు వేయకుండా, హద్దులు చూపించకుండా, రోడ్లు, నీరు, కరెంటు లాంటి, ప్రాథమిక సౌకర్యాలు ఏమి లేని, సుదూర ప్రాంతాలలో ఉన్న స్థలాలకు, హడావిడిగా రిజిస్ట్రేషన్లు చేసి, పేదలకు పంచారు. తద్వారా ఎన్నికలలో ఓట్ల కోసం డ్రామాలా డారు. కానీ పేదలకు ఎటువంటి స్థలం వాస్తవికతలో కేటాయించబడలేదు. వారందరూ, గుంటూరులో వందలాది మంది బాధితులు, జనతా వారధి కార్యక్రమం లో గ్రామాల్లో, ప్రతి ఒక్క వార్డులో తిరుగుతుండగా, మా వద్దకు వచ్చి, ఆ రిజిస్ట్రేషన్ లను క్యాన్సిల్ చేయవలసిం దిగా కోరారు. ఎందుకంటే ఆ రిజిస్ట్రేషన్ పట్టాలు ఉండటం వల్ల వారికి, వాస్తవికతలో స్థలం లేనందున, ప్రస్తుత ప్రభుత్వశీ ,క్రొత్తగా మరో స్థలం కేటాయించక, ఇల్లు కట్టుకోలేక బాధపడుతున్నారు. మేము అదే విషయాన్ని డిప్యూటీ కలెక్టర్ గారికి, మెమోరాండం ఇచ్చి, జరిగిన అవినీతి గురించి చెప్పడం జరిగింది. వారు ఆ విషయాన్ని సీఎంఓ కి చెప్పి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉందని చంద్రబాబు గారు కి చెప్పి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో, వారి కార్యకర్తల స్థలాలను అత్యధిక రేట్లకు, ప్రభుత్వానికి విక్రయించి, అవినీతి సొమ్మును పెంచుకున్నారు. కానీ పేదవాడికి ఇల్లు మాత్రం కట్టించి ఇవ్వలేదు. ఇది పేదల ఆత్మగౌరవం, హక్కులపై జరిగిన దాడిగా పేదలు భావిస్తున్నారు. ఈ విషయాలను జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు గారు ఎండ కట్టారు. ఈ కార్యక్రమంలో, జనతా వారధి కన్వీనర్ తోట శ్రీనివాస్, కో కన్వీనర్ కత్తి సరోజినీ, పార్లమెంటు సంయోజక భీమనేని చంద్రశేఖర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంటేటి బ్రహ్మయ్య, మీడియా ప్యానలిస్ట్ తాడువాయి రామకృష్ణ, ఆఫీస్ సెక్రటరీ నాగేశ్వరరావు, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు శ్రీను నాయక్, మండల అధ్యక్షుడు మల్లాల లక్ష్మణ్ గౌడ్, పాల్గొన్నారు.

# నేడు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ



తెనాలి, మేజర్ న్యూస్ : జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిధిలోని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, కిశోరులకు ఆల్బండజోలు మాత్రలు మంగళవారం ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు డిప్యూటీ డీఎం అండ్ హెచ్వో అన్నపూర్ణ తెలిపారు. కార్యక్రమం ద్వారా పిల్లల లో నులి పురుగుల ద్వారా వచ్చే వ్యాధులను నివారించి, వారి ఆరోగ్యం, పోషణ, విద్యాభ్యాస సామర్థ్యం మెరుగు పరచడం ప్రధాన లక్ష్యం అన్నారు. అంగన్వాడీ స్కూల్స్, పాఠశాలలు, పాఠశాలలకు వెళ్ళని పిల్లలకి ఆల్బండజోలు మాత్రలు అందిస్తారని చెప్పారు. పిల్లలు ఆహారం తిన్న తరువాత మాత్రలు సేవించాలని సూచించారు. కార్యక్రమం లో అంగన్వాడీ సిబ్బంది, ఆశలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొంటారు. పిల్లల తల్లి తండ్రులు తమ పిల్లందరిని, అంగన్వాడీ సెంటర్స్ మరియు స్కూల్స్ కి పంపించి కార్యక్రమంను విజయ వంతం చేయాలని ఆమె కోరారు.

# జేఈఈ మెయిన్ ఫలితాలలలో
# శ్రీ చైతన్య ప్రభంజనం

**ఎగ్జిక్యూటివ్ ఏజియమ్ దుర్గా ప్రసాద్**



**గుంటూరు మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రకటించిన ఆల్ ఇండియా జేఈఈ మెయిన్ 2026 మొదటి సెషన్ ఫలితాలలో శ్రీ చైతన్య గుంటూరు విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనపరిచారు. పి చెన్నకేశవ్ (హాల్ టికెట్ నెంబర్. 260310184531) కు 300 మార్కులకు గాను 285 మార్కులు తెచ్చుకొని (99.9979) పర్సంటైల్ పొందినాడు. అలాగే యమ్ సాకేత్ (హాల్ టికెట్ నెంబర్. 2603102025600) కు 300 మార్కులకు గాను 270 (99.9949) పర్సంటైల్ తో భారత దేశంలోనే అత్యుత్తమ ఫలితాలు తెచ్చుకున్నారు. అదే విధంగా 99.90 పర్సంటైల్ పైన 11 మంది, 99.5 పైన 23 మంది సాధించారు. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను, ప్రిన్సిపల్ను అకడమిక్ డైరెక్టర్ బొప్పన సుష్మ అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎగ్జిక్యూటివ్ ఏజియమ్ దుర్గా ప్రసాద్ డీన్ సురేష్ బాబు, ఏజియమ్ ఎల్ టి సి శ్రీనివాస్., అన్ని క్యాంపస్ల ప్రిన్సిపల్స్ పర్సంటైల్ సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి పేరెంట్స్ కు, ఆధ్యాపకులకు అభినందనుల తెలియజేసినారు.



# భారతీయ సంప్రదాయంలో
# గోమాతకు విశిష్ట స్థానం

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** భారతీయ సాంప్రదాయాలలో గోమాతకు విశిష్ట స్థానం ఉన్నదని రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. తాడేపల్లి మండలంలోని సీతానగరంలో ఉన్న వేదాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ అలివేలు మంగమ్మ దేశీయ గోశాలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గో సంరక్షణ గో సేవ ప్రాముఖ్యతను వివరిస్తూ గోవులకు విన్న విశిష్ట స్థానాన్ని గుర్తు చేశారు. గోవుల సంరక్షణ వలన ప్రకృతి సమతుల్యత పెరుగుతుందని ఆరోగ్య పరిరక్షణ ప్రాచీన సాంప్రదాయాలు సాంస్కృతిక విలువలు పెరుగుతాయి అన్నారు.

# పరాన్న జీవిని నులిమేద్దాం



మొదటి పేజీ తరువాయి

ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నారు. ఇందుకోసం వైద్యశాఖాధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు.

### బాల్యం చిక్కిపోతోంది..

నులి పురుగుల కారణంగా అందమైన బాల్యం చిక్కిపోతోంది.రోగాలతో బాల్యం సతమతమవుతోంది. పిల్లలలో రక్తహీనత, పోషకాహార లోపం, మరియు ఎదుగుదల సమస్యలను అరికట్టి, ఆరోగ్యకరమైన బాల్యాన్ని అందించవచ్చు. 1 సంవత్సరం నుంచి 2 సంవత్సరాల పిల్లలకు (అంగన్వాడీ కేంద్రంలో) ఆల్బెండజోల్ (400 ఎంజీ )అర్ధ మాత్రను పొడి చేసి గ్లాస్ నీళ్లలో కలిపి తాగించాలి.3 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు పూర్తి మాత్రను(చప్పరించదగినది) మధ్యాహ్నం భోజనం తరువాత నీళ్లలో మింగించాలి. భోజనం చేయకుండా మాత్రను వేసుకుంటే కడుపునొప్పి, వాంతులు అయ్యే అవకాశం ఉంది.అనుకోని పరిస్థితుల్లో పైన తెలిసిన సమస్యలు తలెత్తితే వెంటనే వారిని ప్రత్యేక గదిలో ఉంచి ధైర్యం చెప్పి వెంటనే ఆసుపత్రికి తరలించాలి.

### నులిపురుగుల నిర్మూలన వల్ల ప్రయోజనాలు..

పిల్లలో రక్తహీనత నియంత్రిస్తుంది. పోషకాహార ఉపయోగతను, వ్యాధి నిరోధకతను మెరుగు పరుస్తుంది.చదువుపై ఏకాగ్రత, నేర్చుకోగల సామర్థ్యం పెరుగుతుంది. పాఠశాల, అంగన్వాడీ కేంద్రానికి హాజరు మెరుగుపరుస్తుంది. పని సామర్థ్యాన్ని పెంచి జీవన భృతి అవకాశాన్ని పెంచుతుంది.సంక్రమణ క్రమాన్ని తుంచి వేసి సమాజంలో నులిపురుగుల సంక్రమణ వ్యాప్తిని నిరోధిస్తుంది.నులి పురుగులను నిర్మూలిస్తే పిల్లల్లో ఏకాగ్రత పెరిగి బాగా చదువుకుంటారు.

### నేడు జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం



నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్నాడు జిల్లాలో 1541 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో 1,65,176 మంది, 492 ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలలలో 1,49,343 మంది విద్యార్థులు, 218 ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు, ఐటిఐ,నర్సింగ్, ఇతర కళాశాలలో చదువుతున్న 37,942 మంది విద్యార్థులకు, 2031 అంగన్వాడీ కేంద్రాల్లోని 1,42,34 మంది విద్యార్థులు ఉన్నారు. మొత్తం 4,282 విద్యాసంస్థల్లో 1 నుండి 19 సంవత్సరాల లోపు వయసున్న 4,94,845 మంది విద్యార్థులకు, చిన్నారులకు నులి పురుగుల నివారణ మందులు వేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. బి రవి తెలిపారు.

# అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి




మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. రోడ్ల విస్తరణ, డ్రైన్ నిర్మాణ సం,సమయాల్లో పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో సర్వేయర్ ద్వారా మార్కింగ్ చేయాలన్నారు. విద్యుత్ స్తంభాల షిఫ్ట్ కి సంబంధించి పెండింగ్ అంశాలను సదరు శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడాలని ఎస్ఈని ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్, ఈఈలు సుందర్రామిరెడ్డి, వేణు, విష్ణు, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ కు 217 అర్జీలు

మొదటి పేజీ తరువాయి

పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ సూచించారు. అదే విధంగా జిల్లాలో ప్రభుత్వ శాఖలకు సంబంధించి డార్మెంటరీ లో ఉన్న బ్యాంక్ అకౌంట్లను సంబంధిత శాఖల డీడీఓలు ఈకేవైసీ చేసి వెంటనే యాక్టివ్లోకి తీసుకురావాలని సూచించారు. కార్యాలయాల్లోని అన్ని ఫైళ్లను ఈ పి టి ఎస్ లో నమోదు ప్రక్రియను నూరు శాతం వెంటనే పూర్తి చేయాలి అన్నారు.

### ప్రజలు వివిధ సమస్యల పరిష్కారానికి సంబంధించి అర్జీల వివరాలు..

గన్నవరం కు చెందిన డి నాగలక్ష్మి మంగళగిరిలో టిడ్కో హౌసింగ్ కి నగదు చెల్లించాలని ఇప్పటివరకు ఇల్లు కేటాయించలేదని అర్జీ అందించారు.గుంటూరు శ్రీనగర్ కాలనీకి చెందిన మద్దాల వెంకటేశ్వర్లు ఇంటి నిర్మాణానికి గృహ నిర్మాణ పథకం ద్వారా నిధులు మంజూరు చేయాలని అర్జీ అందించారు.దగ్గిరాల మండలం చిలువూరుకు చెందిన కాశీం పీరా బ్యాంకు రుణం చెల్లించటానిక మూడు నెలల వ్యవధి ఇప్పించాలని కోరుతూ అర్జీ అందించారు. గుంటూరు నల్ల చెరువుకు చెందిన జక్కా నవీన్ కుమార్ తాను రూ. 10 లక్షలతో కొనుగోలు చేసిన ఇంటిని అమ్మినవారు ఖాళీ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని న్యాయం చేయాలని కోరుతూ అర్జీ అందించారు. మంగళగిరి మండలం నవులూరు కి చెందిన షాహిదా వితంతు పెన్షన్ మంజూరు చేయాలని అర్జీ అందించారు. తెనాలి స్వరాజ్ థియేటర్ సమీపంలో డ్రైనేజ్ కాలువపై షాపు నిర్మిస్తున్నారని వాటిని తొలగించాలని పలువురు అర్జీ అందించారు. దుగ్గిరాల చిలువూరుకు చెందిన షేక్ నాగులా



బంధువుల వద్ద రూ.1,50,000 అప్పు తీసుకొని వడ్డీతో సహా తిరిగి చెల్లించిన మరల నగదు చెల్లించాలని నోటీసులు పంపించారు. న్యాయం చేయాలని కోరుతూ అర్జీ అందించారు. తుళ్లూరు బోరుపాలెం కు చెందిన సిహెచ్ చంద్రశేఖర్ ఇంటి పన్ను అసెస్మెంట్ చేయాలని అర్జీ అందించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ విజయలక్ష్మి, డీఈఓ సలీం భాషా, ఐసీడీఎస్ పీడీ ప్రసూన, డీఎంహెచ్ఓ డా. విజయలక్ష్మి, ఆర్డీవో శ్రీహరి, లీడ్ బ్యాంకు మేనేజర్ మహిపాల్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడీఏ సత్యన్నారా యణ, డీపీఓ సాయికుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గాంధీ పార్క్ని అన్ని రకాల వసతులతో సమగ్రంగా అభివృద్ధి చేద్దాం

మొదటి పేజీ తరువాయి

ఇతర వివరాలతో సమగ్ర నివేదిక అందించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఇంజినీరింగ్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం గాంధీ పార్క్, ట్రావెలర్స్ బంగ్లాలను పరిశీలించి, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత గాంధీ పార్క్ లో పర్యటించి, పార్క్ విస్తీర్ణం, వాకింగ్ ట్రాక్, డైనోసార్ స్ట్రక్చర్, స్కేటింగ్ రింగ్, సాఫ్ట్ గేమ్స్ జోన్, వాటర్ గేమ్ జోన్, ఓపెన్ జిమ్, చెస్ బోర్డ్ లను పరిశీలించి, ప్రస్తుతం వాటి స్థితిపై వివరాలు అడిగి తెలుసుకొని, పార్క్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణం ఉన్నవాటిని ఫంక్షనింగ్ లోకి తీసుకురావడానికి, నూతన అభివృద్ధి పనులపై ప్రతిపాదనలతో నివేదిక ఇవ్వాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్క్ లో గ్రీనరీ పెంపుపై ఉద్యానవన విభాగ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైతే అదనపు కార్మికులను కేటాయించుకోవాలన్నారు. నగరంలో డివైడర్ల పైన ఉన్న మొక్కలకు ప్రస్తుత వేసవి దృష్ట్యా అదనపు ట్రిప్ ల ద్వారానైనా నీటిని అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పార్క్ ల వారీగా ఉన్న కార్మికుల వివరాలను తమకు అందించాలన్నారు. అనంతరం ట్రావెలర్స్ బంగ్లాని పరిశీలించి, రూమ్ లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రెవెన్యూ అధికారులు గాంధీ పార్క్, ట్రావేలర్స్ బంగ్లా ఆదాయాల పై నివేదిక ఇవ్వాలన్నారు. పర్యటనలో ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఈఈ సుందర్రామిరెడ్డి, డిఈఈలు హనీఫ్, శ్రీనివాస్, వెంకటరమణ, ఆర్ఓ రవికిరణ్ రెడ్డి, ఎస్ఎస్ సాంబయ్య, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



# న్యాయవాదుల విధుల బహిష్కరణ

## – మహమ్మద్ ఖదీర్ దారుణ హత్యను ఖండించిన బార్ అసోసియేషన్

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** బార్ అసోసియేషన్ తీర్మానం మేరకు సోమవారం పట్టణంలోని నాలుగు న్యాయస్థానంలో విధులు బహిష్కరించి తాలూకా న్యాయస్థానం ప్రాంగణంలో ఉన్న న్యాయదేవత విగ్రహం వద్ద మహమ్మద్ ఖదీర్ దారుణ హత్యకు న్యాయవాదులు నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చిన్నం మణిబాబు ఆధ్వర్యంలో న్యాయవాదులు ముక్తకంఠంతో నినాదాలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాద పరిరక్షణ చట్టం అమలు చేయాలి అని, న్యాయవాదుల ఐక్యత వర్ధిల్లాలి అని, ఖదీర్ హత్య ను తీవ్రంగా ఖండిస్తూ దానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలోని జాప్యం వివరాలను అర్జీదారులకు తెలపాలి

**– జీఎంసీ లోని పిజిఆర్ఎస్ ద్వారా 46 అర్జీలు అందాయి**

**– నగర కమిషనర్ కె.మయూర్ అశోక్**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థలో ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ లో అందే ఆర్జీలను త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పరిష్కారంకు జాప్యం జరిగితే తగిన వివరాలను అర్జీదారులకు తెలియచేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అర్జీలను తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రజల నుండి అర్జీలు తీసుకొని మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీల పరిష్కారం పట్ల అధికారులు ప్రత్యేక ద్రుష్టి సారించాలన్నారు. సచివాలయం పరిధిలోనే పరిష్కారం చేసే అంశాలపై ఎవరైనా పిజిఆర్ఎస్ కి ఫిర్యాదులు అందిస్తే సంబందిత కార్యదర్శులు, అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి అర్జీని నిర్దేశిత గడువు మేరకు పరిష్కారం చేయాలని, జీరో బియాండ్ ఎస్ఎల్ఏ నిర్వహించాలన్నారు. అర్జీలు రీ ఓపెన్ అయితే విభాగాధిపతులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 46 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 11, ఇంజినీరింగ్ విభాగం 14, రెవెన్యూ విభాగం 15, ప్రజారోగ్య విభాగం 3, అకౌంట్స్ విభాగానికి సంబందించి 3 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ జి.సాంబశివరావు, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ వెంకటేశ్వరరావు, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.




# మంగళగిరిలో మున్సిపల్ కార్మికుల ధర్నా




**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మున్సిపల్ కార్మికులకు అన్యాయం జరిగిందని, సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని, సమ్మె కాలపు జీతాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయింపులు జరగలేదని విమర్శించారు. సమ్మె కాలపు వేతనాలను చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పనిచేయుచున్న ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు గతంలో సమ్మె చేసిన సందర్భంగా పది రోజులు జీతాలు చెల్లించడం లేదని విమర్శించారు. సిఐటియు మంగళగిరి పట్టణ కన్వినింగ్ కమిటీ కన్వీనర్ ఎం బాలాజీ మాట్లాడుతూ సమ్మె చేసిన వర్కర్లకు 137 జీవో ప్రకారం జీతాలు ఇవ్వాలని కార్పొరేషన్ అధికారులను డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు చెప్పులు, సబ్బులు నూనెలు అందజేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై కమలాకర్, యు దుర్గారావు, పి కృష్ణ, ఫెడరేషన్ నాయకులు కే శ్రీనివాసరావు, వి వెంగమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్పొరేషన్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

# పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గుంటూరు జిల్లా లిఫ్టర్ల ప్రతిభ

**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఈనెల 14,15 తేదీల్లో రాజమండ్రిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీనియర్ క్లాసిక్ (మెన్ & ఉమెన్) పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గుంటూరు జిల్లాకు చెందిన నలుగురు పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు తమ ప్రతిభను చాటి నాలుగు పతకాలు సాధించినట్లు గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్మకుల విజయభాస్కర రావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని సంయుక్తంగా తెలిపారు. సోమవారం నగరంలోని ఫిట్ జోన్ జిమ్ ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. మహిళల 76 కేజీల విభాగంలో ఎల్ లలిత్య బంగారు పతకం సాధించగా పురుషుల 59 కేజీల విభాగంలో పి ప్రదీప్ కుమార్ బంగారు పతకాన్ని, 66 కేజీల విభాగంలో ఎం జస్వంత్ బ్రాంజ్ పతకం, 93 కేజీల విభాగంలో ఎస్. కే . మొహిద్దిన్ సిల్వర్ పతకాన్ని సాధించినట్లు తెలిపారు. మెన్ ఓవరాల్ టీమ్ ఛాంపియన్షిప్ లో భాగంలో గుంటూరు జిల్లా టీమ్ కు మూడో స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కోశాధికారి గుమ్మడి వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ పాతకోటి భాస్కరరావు, ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ కోచ్ ఎం సలోమి తదితరులు పాల్గొన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ చైర్మన్ ఆర్.ఎన్. వంశీకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ బి. ప్రసాద్, బి. చంద్రిక, జాయింట్ సెక్రటరీ లు జి.సాయిరేవతి, ఎండి. మస్తాన్ వలి, అసోసియేషన్ సభ్యులు కె. మధుబాబు, ఎ.పవన్ కుమార్, జి. మల్లేశ్వరరావు, పి. సందీప్, ఎస్ .కే సుభాని తదితరులు అభినందనలు తెలిపారు.



# కళ్ళంలో 3డి ప్రింట్ పై వర్క్ షాప్

**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు చౌడవరం కళ్ళం ఇంజినీరింగ్ కళాశాలలో 3 డి వర్క్ షాప్ పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సాకారంతో ఈ నెల 9 నుండి 14 వరకు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ వర్క్షాప్ మెకానికల్ మరియు సివిల్ ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన ××× & ×ం బి.టెక్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేయబడింది. మొత్తం 75 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిపుణులైన ట్రైనర్ సయ్యద్ ఖాజా హబీదుబ్బీన్ మొహమ్మద్, శిక్షణ భాగస్వామి ఆర్ వి ఎస్ సర్టిఫికేషన్ సహకారంతో నిర్వహించారు. ఈ వర్క్షాప్ ద్వారా విద్యార్థులకు 3ఄ ప్రింటింగ్ సాంకేతికతపై ప్రాయోగిక అనుభవం కల్పించబడింది. శిక్షణలో అడిటివ్ మాన్యుఫాక్చరింగ్ యొక్క మౌళిక అంశాలు 3ఄ మోడలింగ్ పద్ధతులు, స్లైసింగ్ సాఫ్ట్వేర్ వినియోగం, 3ఄ ప్రింటర్ ఆపరేషన్, మెటీరియల్ హ్యాండ్లింగ్, ప్రత్యక్ష ప్రింటింగ్ ప్రదర్శనలు పొందుపరిచారు. సిద్ధాంత జ్ఞానం మరియు అభివృద్ధి చెందుతున్న తయారీ సాంకేతికతల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తూ, విద్యార్థుల ప్రాయోగిక నైపుణ్యాలను మరియు పరిశ్రమకు అవసరమైన సిద్ధతను పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఉంది. విద్యార్థులు స్వయంగా నమూనాలను రూపకల్పన చేసి తయారు చేయడం ద్వారా మెకానికల్ మరియు సివిల్ ఇంజినీరింగ్ రంగాలలో 3ఄ ప్రింటింగ్ యొక్క వాస్తవ వినియోగాలపై విలువైన అవగాహన పొందారు. కార్యక్రమం విజయవంతంగా పూర్తికావడానికి సంస్థ నాయకత్వం సంపూర్ణ మద్దతు అందించింది. కళ్ళం కళాశాల కార్యదర్శి , డా॥ ఎం. ఉమా శంకర రెడ్డి గారు, ప్రిన్సిపాల్, డా. బి. ఎస్. బి. రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, కళ్ళం భరద్వాజ్ , కళ్ళం నవ్య, విద్యార్థుల భవిష్యత్ నైపుణ్యాభివృద్ధి కోసం పరిశ్రమలతో భాగస్వామ్య కార్యక్రమాలు అత్యంత అవసరమని ప్రాముఖ్యతను తెలియచేశారు.



# సమస్యలపై వెనువంటనే పరిష్కార మార్గం




**తాడికొండ మేజర్ న్యూస్:** తాడికొండ నియోజకవర్గం లో ఉన్న పలు గ్రామాలలో ఎన్నో సంవత్సరాలుగా తిష్ట వేసి ఉన్న పలు సమస్యలపై శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అప్పటికప్పుడు వెనివంటనే సమస్యలకు పరిష్కార మార్గం చూపించారు. సోమవారం నాడు గుంటూరులోని జెకెసి కాలేజీ రోడ్డులో ఆయన కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో గ్రామాలలో ఎప్పటినుంచో ఉన్న సమస్యలను పలువురు గ్రామ నాయకులు శాసనసభ్యులు దృష్టికి తీసుకురాగా, వెనువెంటనే సంబంధిత అధికారులతో చరవాణి తో మాట్లాడి సమస్యలపై పరిష్కార మార్గాన్ని చూపించారు. వీటిలో ముఖ్యంగా సైడు కాలువలు సిసి రోడ్లు నిరుపేదలకు ఇండ్ల స్థలాలు వారికి గృహాలు మంజూరు గ్రామాలలో కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు ఇంకా పలు సమస్యలపై వెనువెంటనే పరిష్కార మార్గం చూపించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ ఇంచార్జ్ లుగా ప్రియారెడ్డి, రిజ్వాన్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్(సీఆర్సీ) ఇన్చార్జిలుగా మంగళగిరికి చెందిన ప్రియారెడ్డి, షేక్ రిజ్వాన్ లను నియమిస్తూ జాతీయ కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ (సీఆర్సీ) అధ్యక్షులు వికాస్ పాండే సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం మహిళా విభాగం గుంటూరు జిల్లా ఇన్చార్జిగా ప్రియా రెడ్డి, ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం పురుషులు విభాగం జిల్లా ఇన్చార్జిగా షేక్ రిజ్వాన్ కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లాలోని వినియోగదారుల సమస్యలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా వినియోగదారుల సమస్యలపై తమ వంతు కృషి చేస్తూ, వినియోగదారులకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో తమకు సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కు, తెలంగాణ రాష్ట్ర సీఆర్సీ ఇన్చార్జిలుగా నియమించిన జాతీయ అధ్యక్షులు వికాస్ పాండేకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులు సమాజ సేవలో భాగస్వాములు కావాలి

**– జాతీయ సేవా పథకం సమన్వయకర్త ప్రొఫెసర్ దివ్య తేజోమూర్తి**




**మంగళగిరి, మేజర్ న్యూస్:** విద్యార్థులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని జాతీయ సేవా పథకం సమన్వయకర్త ప్రొఫెసర్ దివ్య తేజోమూర్తి అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని సోమవారం మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి కాజ వెంకటరెడ్డి పాలెం లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్ దివ్య తేజోమూర్తి మాట్లాడుతూ... ఎన్ఎస్ఎస్ శిబిరం ద్వారా పర్యావరణ పరిరక్షణ, గ్రామ అభివృద్ధి వంటి విలువలను విద్యార్థుల్లో పెంపొందించుకోవాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత వంటి సేవల ద్వారా గ్రామంలో విద్యార్థులు ప్రజలతో కలిసి పని చేయాలన్నారు. వైద్య, మౌలిక సేవలతో పాటు గ్రామాభివృద్ధి కార్యక్రమాలను కూడా శిబిరంలో నిర్వహిస్తామని తెలిపారు. శిబిరం ద్వారా విద్యార్థులకు అనుభవం, బాధ్యత భావన పెరుగుతుందని, అవి విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ముఖ్యమని వ్యాఖ్యానించారు. డాక్టర్ సునీత ఎడ్ల మాట్లాడుతూ... గ్రామంలో ఆరోగ్య అవగాహన, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత వంటి కార్యక్రమాల మీద ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు.

## తెలుగులో తీర్పు వెల్లడించిన న్యాయమూర్తి



**తెనాలి, మేజర్ న్యూస్ :** మాతృ భాషా వారోత్సవాలను పురస్కరించుకుని తెనాలి ప్రధాన పౌర న్యాయమూర్తి ఏకా పవన్ కుమార్ సోమవారం తీర్పులు తెలుగులో వెలువరించారు. అందులో రెండు ప్రామిసరీ నోటుకు సంబంధించిన దావాలు ఉన్నాయి. మరొకటి చెక్ బౌన్స్ కేసుకు సంబంధించిన తీర్పులు ఉన్నాయి. తెలుగులో తీర్పులు వెలువరించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమౌతోంది.

## S.V.S.C హై స్కూల్ కు క్రీడా సామాగ్రి బహుకరణ



**వినుకొండ మేజర్ న్యూస్:** నూజెండ్ల మండలం సీతారామపురం గ్రామములోని ఎస్.వి.ఎస్.సి హై స్కూల్ కు కీర్తిశేషులు శ్రీ బిరుదు వీరయ్య (పి.ఇ.టి) జ్ఞాపకార్ధముగా వారి కుమారుడు మరియు కోడలు బిరుదు ధ్యాన్ చందు శిరీషా ఎస్.వి.ఎస్.సి పాఠశాలకు చెందిన పి.ఇ.టి గార్లపాటి విజయ్ ద్వారా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిష్టా కామేశ్వర రావు కి సుమారుగా 12 వేల రూపాయల విలువ చేసే క్రీడా సామాగ్రి అందజేయడం జరిగింది..ఈ కార్యక్రమములో పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది. క్రీడా సామాగ్రి బహూకరించిన చందు మరియు శిరీష కి ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

## మండపల్లి స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ చీఫ్ విప్పు జీవి జి డి సి సి చైర్మన్ మక్కెన



**వినుకొండ మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వినుకొండ నియోజకవర్గం, బొల్లాపల్లి మండలంలోని మన్నేపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి తిరుణాల వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ద్వాదశ జ్యోతిర్లింగాలను అభిషేకించిన ప్రజా పిత బ్రహ్మకుమారి ఈశ్వర్య విశ్వవిద్యాలయం



**వినుకొండ మేజన్ న్యూస్:** మహాశివరాత్రి పర్వదినం రాత్రి జాగరణ సందర్భంగా వినుకొండ పట్టణంలోని చీరా గ్రౌండ్ నందు ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం బ్రహ్మకుమారి సీనియర్ సభ్యురాలు భారతి మాట్లాడుతూ ప్రతి భక్తుడికి కాశీ నుంచి కన్యాకుమారి వరకు ఉన్న ద్వాదశి జ్యోతిర్లింగాలను దర్శించే అవకాశం ఉండకపోవచ్చు అలాంటివారికి ఈ నమూనాల ద్వారా ఆ అనుభూతి కలిగించే ఉద్దేశంతో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామని ద్వాదశ జ్యోతిర్లింగాల దివ్యదర్శనం మరియు సామూహిక అభిషేకాలు నిర్వహించారు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేశంలోని పుణ్యక్షేత్రాలలోని జ్యోతిర్లింగాల నమూనాలను భక్తులు ఒకే చోట దర్శించుకునేలా ఏర్పాటు చేయడం అభినందనీయమని మహిళ భక్తులు కొనియాడారు. తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు వీకే రాధిక ఉమా అరుణ శాంతి పాల్గొన్నారు మహిళా భక్తులు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉద్యాన పంటలను ప్రోత్సహించండి.. రైతు ఆదాయాన్ని పెంచండి ప్రభుత్వ చీఫ్ విప్ జీవి





**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండను హార్టికల్చర్ హబ్ గా మార్చాలి వ్యవసాయ ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలి ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా రైతులకు అధిక ఆదాయం కల్పించవచ్చని ఆ దిశగా వ్యవసాయ శాఖ ఉద్యోగులు పనిచేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు సూచించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, ఉద్యోగులతో సోమవారం తన కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ తక్కువ నీటితో, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందటానికి ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడం చాలా అవసరం అన్నారు.గ్రామీణ స్థాయిలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఉద్యాన పంట సాగు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. వినుకొండ నియోజకవర్గం లో పండ్ల తోటల సాగుకు సారవంతమైన భూములు ఉన్నాయని, బోర్లు, బావులు నీటి వనరు ఉన్న భూముల్లో ఉద్యాన పంట సాగుకు రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. పండ్ల తోటలు, కూరగాయలు, పూల తోటల సాగుకు ప్రభుత్వం ఉద్యాన అభివృద్ధి పథకం ద్వారా రాయితీలు అందిస్తుందని, మొక్కలు, డ్రిప్ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందజేస్తూ ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచి క్షేత్రస్థాయిలో ఉద్యాన పంట సాగును పెంచే విధంగా పనిచేయాలన్నారు. పండ్లు, కూరగాయల పంట సాగుతో ఎకరానికి 2 నుంచి 3 లక్షల ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. క్షేత్రస్థాయి వ్యవసాయ ఉద్యోగులు అవకాశం ఉన్న ప్రాంతాల్లో రైతుల చేత ఉద్యాన పంటలు వేయించి అధిక ఆదాయాన్ని పెంచి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు. పేదరికం లేని సమాజాన్ని స్థాపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ఆ దిశగా పయనిస్తుందన్నారు. ఉద్యాన పంట సాగును పెంచడంలో బాధ్యతగా పనిచేసే, ప్రతిభను కనపరిచిన ఉద్యోగులను అవార్డులు, క్యాష్ రివార్డులతో ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.

# విజన్ 2047 కూటమి ప్రభుత్వ లక్ష్యం

- వైసిపి నాయకులు వాస్తవాలు తెలుసుకోవాలి
- ఎమ్మెల్యే బూర్ల

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ప్రస్తుత కూటమి ప్రభుత్వం విజన్ 2047 లక్ష్యంతో ముందుకు సాగుతోందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ సహకారంతో కేంద్ర ప్రభుత్వం నేతృత్వంలో సూపర్ సిక్స్ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. గుంటూరు నగరంలోని ప్రత్తిపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్ ను ఆర్థిక మంత్రి మూడవ సారి అసెంబ్లీ లో ప్రవేశ పెట్టారు. కానీ ఎన్నడూ ఎరుగని రీతిలో వైసీపీ నేతలు దుష్ట సాంప్రదాయానికి తెరతీశారని మండిపడ్డారు. ప్రవేశపెట్టిన బడ్జెట్ లో లోపాలు ఉంటే ప్రతిపక్ష నేతలు ఎత్తి చూపవచ్చు. వాళ్లు అసెంబ్లీకి వస్తే వాస్తవాలు తెలుస్తాయి. అసెంబ్లీకి రాకుండా సూపర్ సిక్స్ ఫ్లాప్ అంటూ తమ ఎల్లో మీడియా పత్రికను అడ్డుపెట్టుకొని అవాస్తవాలను ప్రచురిస్తుందని విమర్శించారు. చట్టసభల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ విషయంలో అసత్య ప్రచారాలు వైసీపీ నాయకులు చేస్తున్నారని అన్నారు. అన్ని పథకాల్లో కోతలు కోస్తున్నారనే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత ఇరవై నెలలుగా కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ఇంకా పెంచుతున్నామే కానీ తగ్గించే ఆలోచన చేయటం లేదని అన్నారు. ఇరవై నెలల కూటమి పాలనపై ఏ ప్లాట్ ఫారం పైన చర్చించేందుకు అయినా సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ప్రజలను సంపన్నులుగా చేసేందుకు 2026-27 బడ్జెట్ లో అన్ని అంశాలను పొందుపరిచారని తెలిపారు. ఇరవై నెలల కాలంలో రాష్ట్రంలో జీడీపి 10.75 శాతం పెరిగిందన్నారు. జాతీయ స్థాయిలో జిడిపి కంటే మూడు శాతం అదనంగా ఉంది. ప్రతినెలా ప్రతి వ్యక్తికి రెండు వేల రూపాయల తలసరి ఆదాయం పెరిగిందన్నారు. రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని కాగ్ ఇచ్చిన నివేదికల్లో స్పష్టం చేశారని తెలిపారు. రెవెన్యూ లోటు 22 వేల కోట్లు ఉంటుందని ప్రతిపాధించామని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, వాటికి కట్టాల్సిన వడ్డీలతో రాష్ట్రం కూనారిల్లిందన్నారు. రెవెన్యూ లోటు ను తగ్గించగలిగితే నే అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయవచ్చునని అన్నారు. మూలధన వ్యయం పెరిగితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. గత ప్రభుత్వం హయాంలో మూలధనం వ్యయం 12 వేల కోట్లకు మించలేదని అన్నారు. కానీ నేడు 53,105 కోట్లకు మూలధన వ్యయం పెంచామని చెప్పారు. ఇప్పటికే ఆరు లక్షల ఉద్యోగాలు వచ్చాయని, ఎనిమిది లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బిల్ గేట్స్ గుమ్మస్తా కూడా రాష్ట్రానికి రాలేదని ఎద్దేవా చేశారు. నేడు విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు హయాంలో బిల్ గేట్స్ రాష్టానికి రానున్నారని చెప్పారు. గుంటూరు ఛానల్ అభివృద్ధి కి నిధులు వస్తున్నాయి. ఛానల్ పర్చూరు వరకు పొడిగించాల్సి ఉంది. అక్కడ వరకు నీటిపారుదల సులభంగా ఉండాలంటే చానల్ ను ఆధునికరించాల్సిన అవసరం ఉంది. రైతులకు సంబంధించిన ఎటువంటి అభివృద్ధి పనులకైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుముఖంగా ఉన్నారని అన్నారు. అమృత్ 2 ద్వారా ప్రతి ఇంటికీ మంచినీరు 24 గంటలు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. విలీన గ్రామాల ప్రజలకు మంచినీటి సరఫరా చేసేందుకు 27 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. బైపాస్ నుండి ప్రత్తిపాడు, పర్చూరు వెళ్లే పాత మద్రాస్ రోడ్డు నాలుగు లైన్ల విస్తరణకు అంచనాలు రూపొందించాం. ప్రస్తుతం ఇన్నర్ రింగ్ రోడ్డు 3వ దశ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

గుంటూరు మండలం పరిధిలోని 11 పంచాయతీలు నగరపాలక సంస్థ లో విలీనం కావడానికి కొంత సమయం పడుతుందని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్యే రామాంజనేయులు సమాధానం చెప్పారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన జరుగుతుందని... ఆ సమయంలో విలీన అంశం ఇబ్బందిగా ఉంటుందనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు గింజుపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ కార్పొరేషన్ రుణాల కొరకు దళారులను నమ్మవద్దు : సాతులూరి కుమార్



**మాచర్ల మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఎస్సీల సంక్షేమానికి, అభివృద్ధి కొరకు 20వేల కోట్లు పైగా కేటాయించి ఎస్సీలకు పెద్దపీట వేశారని ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కుమార్ మాచర్ల తన వ్యక్తిగత కార్యాలయంలో మాట్లాడుతూ కార్పొరేషన్ కి 361 కోట్లు కేటాయింపు ఎస్సీలు ఆర్థికంగా పురోభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ముఖ్యంగా త్వరలో ప్రభుత్వ ఆదేశానుసారం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే లోన్స్, భూ పంపిణీ లాంటి ఏ ఇతర పథకాలు అయినా లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా ఆయా నియోజకవర్గాలలో అర్హులైన కష్టపడిన ఎస్సీ సామాజిక వర్గాలకు స్థానిక ఎమ్మెల్యేల సూచనలు అర్హులైన వారినీ అధికారులు ఎంపిక చేస్తారన్నారు.భూమి కొనుగోలు పథకం ద్వారా భూమి ఇప్పిస్తాను అని గాని లేకపోతే తక్కువ ధరకే భూములు కొనుగోలు చేయండి ఎస్సీ కార్పొరేషన్ నాకు తెలుసు కోట్ల రూపాయలు వచ్చే విధంగా చూస్తానని రైతులను మోసం చేయటం, లోన్స్ కొరకు ఎస్సీ లు దళారులను,మోసగాళ్లకు నమ్మి నష్టపోవద్దని తెలియజేశారు. పైన తెలిసిన మోసాలు మీ దృష్టికి వచ్చినట్లయితే ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఉన్న నా దృష్టికి కానీ, లేకా స్థానిక ఎమ్మెల్యే దృష్టికి గాని తీసుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఇంత పెద్ద బడ్జెట్ ను ఎస్సీలకు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు లోకేష్, పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# దశల వారీగా గ్రామాల్లో సమస్యలు పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రజల వద్దకు ప్రవీణ్ వంద రోజులు వంద గ్రామాలు కార్యక్రమం చేపట్టామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు.సోమవారం కంభంపాడు గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.మీరెవరు ఎమ్మెల్యే ఆఫీసుల చుట్టూ తిరగొద్దని, మీ గ్రామంలో మీ సమస్య వినేందుకు నేనే స్వయంగా వస్తున్న అని ఆయన అన్నారు.వంద రోజులు వంద గ్రామాలతో వచ్చిన విన్నపాలను పరిశీలించి విడతల వారీగా పరిష్కరించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.ప్రతి సమస్యను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లామని జరిగిన 20 నెలల పాలన అభివృద్ధి సంక్షేమం గురించి వివరించారు. జరగాల్సిన 24 నెలల్లో విడతల వారీగా ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు.అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.చిన్న చిన్న విషయాలకు నాకోసం ఎదురుచూపులు చూడవద్దన్నారు.నేనే మీ వద్దకు వస్తా మీ సమస్య వింట అధికారులతో మాట్లాడతా విడతల వారీగా మీ సమస్యలన్నీ పరిష్కరిస్తా అని భాష్యం ప్రవీణ్ ముక్తకంఠంతో సమావేశంలో అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు ముంతాజ్, గంగినేని




లీలావతి మాదినేని సుబ్బయ్య, కృష్ణకుమారి, అత్తి మల్ల వెంకటేశ్వర్లు మాజీ ఎంపీటీసీ కృష్ణ దుప్పటి బాలకృష్ణ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పిన్నెల్లి జన్మదిన వేడుకలు

## - రాష్ట్ర వాలంటీర్ వింగ్ సంయుక్త కార్యదర్శి పండ్ల మనోజ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహణ



**మాచర్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు, మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం హైదరాబాదు నగరంలో రాష్ట్ర వాలంటీర్ వింగ్ సంయుక్త కార్యదర్శి, పశు వేముల గ్రామ వైఎస్ఆర్సీపీ నేత పండ్ల మనోజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఏపీ రాష్ట్రానికి చెందిన పలువురు వైయస్సార్సీపి శ్రేణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండ్ల మనోజ్ కేక్ కటింగ్ చేసి పలువురికి పంపిణీ చేశారు. పండ్ల మనోజ్ మాట్లాడుతూ పల్నాటి పులి.. మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. తమ నాయకుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. త్వరలోనే తమ పిన్నెల్లి సోదరులకు బెయిల్ మంజూరై తిరిగి మరలా ప్రజాక్షేత్రంలోకి రానున్నట్లు తెలిపారు. అనంతరం పలువురు వైయస్సార్సీపి శ్రేణులు మాట్లాడుతూ హైదరాబాదు నగరంలో రాష్ట్ర వాలంటీర్ వింగ్ సంయుక్త కార్యదర్శి పండ్ల మనోజ్ నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం ఎంతో అభినందనీయం అన్నారు. పిన్నెల్లి బ్రదర్స్ పై పండ్ల మనోజ్ కు ఉన్న అభిమానం వెలకట్టలేనిదని వారు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# చంద్రబాబు విజనరీ గల నాయకుడు

## - గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పడమట జగదీష్ కుమార్

**పెదకాకాని మేజర్ న్యూస్ :** డిజిటల్ విప్లవానికి భారతదేశంలో బలమైన పునాదులు ఉన్నాయని భారతదేశం డిజిటల్ విప్లవంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషిస్తున్నారని బిల్ గేట్స్ కితాభివటం అభినందనీయమని గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి పడమట జగదీష్ కుమార్ తెలిపారు బిల్ గేట్స్ మొదటిసారి చంద్రబాబును కలిసినప్పుడు ఆయన ఆలోచనల్లో ముందుచూపు ఉందనే విషయాన్ని ఆనాడే గ్రహించినట్టు వెల్లడించడం అభినందనీయమన్నారు 1990లలో బిల్ గేట్స్ తో చంద్రబాబు నాయుడు మొదటి సమావేశం ఐటీ రంగంపై నా విజన్ను పంచుకోవడంతో మొదలైందని ఒక టెక్నాలజీ ఎకోసిస్టమ్ నిర్మాణంతో ప్రారంభమైన ఆ ప్రయాణం, నేడు పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఒక గొప్ప విప్లవంగా కొనసాగుతుందని అన్నారు నేడు అమరావతి సచివాలయంలో, 20472 విజన్ను చంద్రబాబు నాయుడు బిల్ గేట్స్ కు వివరించడం ద్వారా రాష్ట్రంలోని ప్రాధాన్యత రంగాలు, గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ప్రజల సాధికారత కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని అన్నారు దీంతో అందరం కలిసి ఉమ్మడిగా మా లక్ష్యాలను సాధిస్తామనే నమ్మకం కలిగిందన్నారు మానవ జీవనాన్ని మెరుగుపరిచేందుకు సాంకేతికతను సేవగా మార్చడమే చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారని పేర్కొన్నారు 1990లో బిల్ గేట్స్ను కలిసినప్పుడు కలిగిన స్ఫూర్తితోనే నేడు టెక్నాలజీ ఆధారిత పరిపాలనకు చంద్రబాబు నాయుడు బాటలు వేశారని గుర్తు చేశారు ఆర్టీజీఎస్ ద్వారా పరిపాలనలో వేగం, వ్యాపార సౌలభ్యం పెరగడమే కాకుండా, ప్రజల జీవితాల్లో ప్రత్యక్షంగా సానుకూల మార్పులు వస్తున్నాయని ఇదంతా సీఎం చంద్రబాబు నాయుడు చొరవేనని పేర్కొన్నారు ప్రభుత్వ పాలనలో వివిధ ప్రక్రియలను, నిబంధనల్ని మరింత సరళీకరించేలా కార్యాచరణ చేపట్టాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించి ఇందులో భాగంగా కొన్ని చట్టాలను కూడా సరళతరం చేసేలా నిర్ణయం తీసుకుంటు న్నామని స్పష్టం చేశారన్నా రు ప్రభుత్వ సేవలు అత్యంత సులభంగా ప్రజలకు చేరువ కావాలన్నదే సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు దీనిపై అధ్యయనం కోసం ఓ కమిటీ వేయాలని అధికారులను ఆదేశించారన్నారు టెక్నాలజీ పూర్తిగా అందుబాటులోకి వచ్చిన తర్వాత కూడా చెల్లింపులు ఇతర ప్రభుత్వ సేవల కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకూడదని ఆటోమేషన్ దిశగా అడుగులు ముందుకు పడాలని ప్రజల్లో డిజిటల్ లిటరసీ పెంచేలా చర్యలు సీఎం చంద్రబాబు నాయుడు చేపట్టడం హర్షణీయమని అన్నారు.



# సమస్యల పరిష్కారానికి సత్వరం కృషి

## - శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వరం కృషి చేస్తానని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు.సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి వినతులను నేరుగా స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలకు వెంటనే అధికారులకు వెంటనే ఫోన్ చేసి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నా దృష్టికి కొన్ని సమస్యలు, గృహ, పెన్షన్, వైద్యం, పలు సమస్యలు తీసుకొచ్చారు. ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉందని కన్న వివరించారు.

# మిర్చియార్డ్ పాలకవర్గ ప్రమాణస్వీకారానికి భారీగా తరలివెళదాం

### జనసేన శ్రేణులను పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య



**గుంటూరు మేజర్ న్యూస్ :** ఆసియాలోనే అతిపెద్ద మిర్చి వ్యాపార సముదాయమైన మిర్చియార్డ్ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకార మహోత్సవానికి భారీస్థాయిలో జనసేన శ్రేణులు తరలిరావాలని మాజీ శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య పిలుపునిచ్చారు. మిర్చియార్డ్ డైరెక్టర్ గా నియమితులైన జనసేన పార్టీ నగర కార్యదర్శి కటకంశెట్టి విజయలక్ష్మి నేతృత్వంలో పార్టీ ప్రముఖులతో, డివిజన్ అధ్యక్షులతో విద్యానగర్ లో సమావేశం నిర్వహించారు. ఈ నెల 20 న జరగనున్న ప్రమాణస్వీకారానికి సంభందించి జనసమీకరణ రూట్ మ్యాప్ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కిలారి రోశయ్య మాట్లాడుతూ మిర్చియార్డ్ పాలకవర్గంలో వైస్ చైర్మన్ పదవితో పాటుగా రెండు డైరెక్టర్ పదవులు జనసేనకు దక్కటం హర్షనీయమన్నారు. జనసేన పార్టీలో కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ న్యాయం జరుగుతుంది అనటానికి ఈ పదవులే ప్రత్యక్ష నిదర్శనమన్నారు. జనసేన పార్టీకి పునాదిగా ఉంటూ నిస్వార్ధంగా పనిచేసుకుంటూ ముందుకుసాగుతున్న వారికి జనసైనికుడు, వీరమహిళ అన్న బాధ్యతలే అతిపెద్ద పదవులని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయబ్ కమాల్ మాట్లాడుతూ వచ్చే శుక్రవారం చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో జరగనున్న ప్రమాణ స్వీకారాణికి గుంటూరు అర్బన్ పరిధిలో ఉన్న 57 డివిజన్ ల నుంచి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు. పార్టీ మరింత బలోపేతం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని నాయబ్ కమాల్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అడపా మాణిక్యాలరావు, ఆళ్ళ హరి, నారదాసు ప్రసాద్, చింతా రాజు, బండారు రవీంద్ర, బుడంపాడు కోటి, బొడ్డుపల్లి రాధాకృష్ణ, బొందెల నవీన్, గంగరాజు, డివిజన్ అధ్యక్షులు, వీరమహిళలు కవిత, అలివేలు, అన్నపూర్ణ దేవి, వరలక్ష్మి, యడ్ల రాధికా, లలిత అంజనాదేవి పాల్గొన్నారు.

# నేడు మంగళగిరిలో మల్లేశ్వర స్వామి వారి రథోత్సవంలో పాల్గొననున్న మంత్రి నారా లోకేష్

**మంగళగిరి మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు మంగళగిరిలోని బ్రహ్మసూత్రం గల శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న రథోత్సవంలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు. ఈ మేరకు సోమవారం మంత్రి లోకేష్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా శివాలయం రథానికి మంత్రి లోకేష్ తన సొంత నిధులు రూ. 20 లక్షలతో మరమ్మతులు చేయించిన విషయం విదితమే.

# లాడ్జి నిర్వాహకుడిపై అట్రాసిటీ కేసు

**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు పట్టణంలో ఐలాండ్ సెంటర్లోని రుద్రశ్రీ లాడ్జి నిర్వాహ కుడిపై అర్బన్ పోలీసులు అట్రాసిటీ కేసు FIR NO: 32/2026 నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అర్బన్ సీ.ఐ ఎల్.వీరానాయక్ కథనం ప్రకారం రుద్రశ్రీ లాడ్జిలో ఈ నెల 13వ తేదీన ఓ వ్యక్తి అనుమానాస్పద రీతిలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కొందరు మీడియా ప్రతినిధులు లాడ్జి వద్దకు వెళ్లి ఫొటోలు వీడియోలు తీసే క్రమంలో లాడ్జి యజమాని బండి నాగరాజు మీడియా ప్రతినిధులను దుర్భాషలాడటమే కాకుండా ఫొటోలు డిలీట్ చేయాలని లేదంటే అంతు చూస్తానని బెదిరించినటు పెరికల శ్రీనివాస్ అనే విలేకరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అంతేకాకుండా అక్కడ ఉన్న ప్రజల సమక్షంలో తనను కులం పేరుతో దూషించడమే కాకుండా అంతు చూస్తానని బెదిరించినట్లు ఫిర్యాదు చేయగా అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ తెలిపారు.

## బెటాలియన్ లో వేడుకగా స్వామివారి కల్యాణ మహోత్సవం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మహాశివరాత్రిని పురస్కరించుకొని మంగళగిరిలోని ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ లో శ్రీ పార్వతీ సమేత అమరలింగేశ్వరస్వామివారి దేవస్థానం నందు ఆదివారం రాత్రి స్వామివారి అభిషేకాలు, కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ కమాండెంట్ కె.నగేష్ బాబు సతీసమేతంగా, అడిషనల్ కమాండెంట్ డి.ఆశీర్వాదం సతీసమేతంగా హాజరై స్వామివారి అభిషేకాలు, కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. సోమవారం మధ్యాహ్నం బెటాలియన్ కమాండెంట్ కె.నగేష్ బాబు, అడిషనల్ కమాండెంట్ డి.ఆశీర్వాదం చేతుల మీదుగా అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బెటాలియన్ అధికారులు, సిబ్బంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## బీజేపీ 'జనతావారధి'లో అర్జీలు అందజేత



**మంగళగిరి, మేజర్ న్యూస్:** బీజేపీ ఆధ్వర్యంలో వారం వారం సోమవారం పార్టీ కార్యాలయంలో జనతా వారధి కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సోమవారం ఉదయం 11గంటలకు నిర్వహించిన జనతావారధి కార్యక్రమానికి బీజేపీ పట్టణ అధ్యక్షుడు మునగాల నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా... ముఖ్యఅతిథిగా ఆ పార్టీసీనియర్ నాయకుడు, మంగళగిరి పీఏసీఎస్ డైరెక్టర్ అందె శివశంకరరావు హాజరయ్యారు. పలువురు స్థానికులు తమ సమస్యలపై రాత పూర్వకంగా అందజేసిన అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు కోరారు. ప్రధానంగా మంగళగిరి నగరంలో గోవులకు కలుగుతున్న ఇబ్బందుల గురించి ఒక అర్జీ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద గృహం మంజూరుచేయమని ఒక అర్జీ, మంగళగిరి రైల్వేస్టేషన్లో బెంగుళూరు వెళ్లే రైళ్లు నిలుపుదలకు సంబంధించి ఒక అర్జీ అందజేశారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే జనతా వారధి కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 11 గంటలకు పార్టీ కార్యాలయం వద్ద జరుగుతుందని, రెవెన్యూ, మున్సిపల్ సమస్యలు అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు ఇచ్చి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తామని బీజేపీ పట్టణ అధ్యక్షుడు మునగాల నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి బి నరసింహారావు, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు బుద్ధంటి రవికిరణ్, కార్యదర్శి పిల్లి నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ నందం యశోదకుమార్ బాబు, చౌహన్ సింగ్, తాడిపర్తి సోమశేఖర్, కర్ణ రోశయ్య, సంగబత్తుల నరసయ్య, కె నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా ఉంటా

- స్నేహితుని మరణం తనకెంతో కలిసి వేసింది
- ఎమ్మెల్సీ ఏసురత్నం



**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలో ఆర్టీసీ కాలనీ నందు మన ఎమ్మెల్సీ ఏసురత్నం బాల్య స్నేహితుడు,క్లాస్ మెట్ అయినా సుభాని అకస్మాత్తుగా మరణించాడన్న వార్త తనకు తీవ్ర కలవరపాటుకు గురి చేసిందని ఎమ్మెల్సీ ఏసురత్నం తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. సోమవారం వారి నివాసం వద్ద వారి పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులు ఓదార్చి అంతిమయాత్రలో పాల్గొన్నారు. సుభాని విలువలతో కూడిన జీవితాన్ని గడిపారని, స్నేహానికి మారుపేరుగా నిలిచారని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం అభిప్రాయపడ్డారు. సుభాని భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, ఏసురత్నం యూత్ సభ్యులు (ఫ్రెండ్స్),, తదితరులు పాల్గొన్నారు.

# నూతన మస్జిద్ సందర్శించిన కన్నా





**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఎన్జీవో హోం సెంటర్లో నూతనంగా నిర్మించిన మస్జిద్ ఈ బిలాల్ ను మాజీ మంత్రి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ సందర్శించారు. ముస్లిం సోదరులకు కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. 110 ఏళ్ల చరిత్ర గలిగిన ఈ మస్జిద్ ను అత్యంత భారీ హంగులతో,అద్భుతంగా పునః నిర్మించుకున్న ముస్లిం సంఘాలను, సోదరులను ఆయన అభినందించారు. అనంతరం శాసనసభ్యులు కన్నాను స్థానిక పెద్దలు ఘనంగా సత్కరించి,సన్మానించారు. ఈ కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యక్షులు మస్తాన్ వలి, నరసరావుపేట పార్లమెంటు తెదేపా ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు, ముస్లిం పెద్దలు,కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు.

## ఖుద్దూస్ మృతి పట్ల - ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సంతాపం

**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు పట్టణం 4వ వార్డుకు చెందిన షేక్ ఖుద్దూస్ గారు అనారోగ్యంతో కొద్దిసేపటి క్రితం మృతి చెందిన వార్త తెలిసి పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ధూళిపాళ్ళ కుటుంబ ఆత్మీయుడు స్వర్గీయ వీరయ్య చౌదరి నాటి నుండి నేటి వరకు సుదీర్ఘకాలం పాటు డ్రైవర్‌గా విధులు నిర్వర్తించిన షేక్ ఖుద్దూస్ కుటుంబ సభ్యుడిలా మమేకమై సేవలందించారని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ స్మరించుకున్నారు. ఆయనతో ఉన్న ఆప్యాయ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్వార్త విన్న వెంటనే ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ ఖుద్దూస్ కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి ఈ లోటు తీరనిదని, భగవంతుడు వారికి మనోధైర్యం ప్రసాదించాలని కోరుకున్నారు. ఖుద్దూస్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వై.వి సుబ్బారెడ్డిని కలిసిన సత్తెనపల్లి నాయకులు





**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** వైఎస్సార్ సీపీ రాజ్యసభ సభ్యులు (ఎంపీ), ఆ పార్టీ రీజనల్ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి ని సత్తనపల్లి నియోజకవర్గ నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల పరిధిలోని కొమెరపూడి గ్రామానికి చెందిన కళ్ళం గంగాధర్ రెడ్డి కుమార్తె వివాహ శుభలేఖ అందజేసి ఆహ్వానించారు. వై వి ని కలిసిన వారిలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్, పార్టీ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు , రాష్ట్ర రైతు సలహా మండలి మాజీ సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, రాజుపాలెం నాయకులు మర్రి సుబ్బారెడ్డి , రాజుపాలెం నాయకులు తేలుకుట్ల చంద్రమౌళి లు ఉన్నారు .

# నేడు ఎయిమ్స్ ద్వితీయ స్నాతకోత్సం

-అతిథులుగా కేంద్రమంత్రి అనుప్రియ పటేల్, రాష్ట్రమంత్రి లోకేష్

-వివరాలు వెల్లడించిన ప్రొఫెసర్ అహంతేమ్ సింగ్

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ ద్వితీయ స్నాతకోత్సవం మంగళవారం సాయంత్రం 4గంటలకు ఎయిమ్స్ ఆడిటోరియంలో జరుగుతుంది. ఈ సందర్భంగా ఎయిమ్స్ మీడియా సెల్ ఆద్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ అహంతేమ్ సింగ్ మాట్లాడారు. స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్, గౌరవ అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మానవవనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరవుతారని వెల్లడించారు. ఎయిమ్స్ మంగళగిరి అధ్యక్షుడు మేజర్ జనరల్ (డాక్టర్) తపన్ కుమార్ సాహా అధ్యక్షత వహిస్తారు. స్నాతకోత్సవంలో 49 ఎంబీబీఎస్ గ్రాడ్యుయేట్లు, 5 ఎండీ/ ఎంఎస్ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, 4 పోస్ట్-డాక్టోరల్ సర్టిఫికేట్ కోర్సు విద్యార్థులకు ముఖ్య అతిథి, గౌరవ అతిథి డిగ్రీలను ప్రదానం చేసి, స్నాతకోత్సవ ప్రసంగం చేస్తారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ సంస్థ ఇటీవలి విజయాలపై ప్రొఫెసర్ అహంతేమ్ సింగ్ సంక్షిప్త పురోగతిని వెల్లడించారు. సమావేశంలో అకడమిక్స్ డీన్ ప్రొఫెసర్ దేసు రామమోహన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ మోహన్, అడ్మిన్ డిప్యూటీ డైరెక్టర్ కల్నల్ శశికాంత్ తుమ్మా, మీడియా సెల్ చైర్ పర్సన్ డాక్టర్ పి.కె.శంకరన్, మీడియా సెల్ అధికార ప్రతినిధి డాక్టర్ కొల్లు వంశీకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



# కనులపండుగగా శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల దివ్య కళ్యాణం



## - శ్రీ స్వామి వారి కళ్యాణమునకు పోటెత్తిన భక్తులు

**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవముల సోమవారము శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవిగా భక్తులు దర్శించుకున్నారు. ఉదయం గం. 5.00 లకు సుప్రభాతసేవ, మహా హారతులతో మేలీదలై శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములుస శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు నంది వాహనముపై మేళతాళముల నడుమ అత్యంత వైభవోపేతముగా జరిగింది. భక్తులు, పెదకాకాని గ్రామ ప్రజలు గ్రామెత్సవము నందు శ్రీ స్వామి, అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. మహాశివరాత్రి ఆదివారము రాత్రి 10.30 లకు లింగోద్భవకాలమున స్వామ వారికి ఏకాదశ ద్రవ్యములతో విశేష రుద్రాభిషేకము చేసినారు. ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ శాసనసభ్యుల వారి



కుటుంబ సభ్యులు లింగోద్భవకాల అభిషేకమునకు హాజరైనారు. 12.00 లకు గజవాహనము పై శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల ఎదుర్కోలోత్సవము తెల్లవారుజామున గం.2.00 లకు శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి కళ్యాణము అత్యంత వైభోపేతముగా జరిగింది. ఆలయ పునః నిర్మాణ దాతలు శ్రీ కొల్లిపర వంశీకులు వారిచే అమ్మవారికి పట్టు వస్త్రములు ముత్యాల తలంబ్రాలు సమర్పించారని ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమారు, పాలకమండలి ఛైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు, సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణమునకు హాజరైనారు. కళ్యాణము అనంతరము భక్తులకు ఉచితముగా లడ్డు ప్రసాదము, శ్రీ స్వామి వారి కళ్యాణ అక్షింతలు భక్తులకు అందజేసినారు.



మంగవారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరిదేవి అలంకారములో భక్తులను అనుగ్రహించెదరని తెలిపినారు. బ్రహ్మోత్సవములలో భాగముగా మంగళవారము సావ 4.00 లకు శ్రీ స్వామి వారి శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల దివ్య రథోత్సవము పంచ వాద్యములు, విశేష వేషధారణలతో విద్యుత్ దీపాలతో అత్యంత వైభవముగా జరుగునని తెలిపినారు అలాగే బుధవారము మధ్యాహ్నం గం.4.00 నుండి శ్రీభ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల తెప్పోత్సవము అత్యంత వైభవోపేతముగా వివిధ శాఖల సహాకారముతో నిర్వహించబడునని అధిక సంఖ్యలో భక్తులు రథోత్సవము, తెప్పొత్సములో పాల్గోన్ని జయప్రదం చేయవలసినదిగా ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమారు, పాలకమండలి ఛైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు, ధర్మకర్తలమండలి సభ్యులు పాల్గొన్నారు.







# శాప్ లీగ్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) రూపొందించిన శాప్ లీగ్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో విడుదల చేశారు. రాష్ట్రంలోని అట్టడుగు స్థాయి నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో 'శాప్ లీగ్' తో నూతన క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ లీగ్ ఫిబ్రవరి రెండో వారం నుండి డిసెంబర్ వరకు ఏడాది పొడవునా కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి క్రీడాకారులు, ముఖ్యంగా పాఠశాల స్థాయి విద్యార్థులు ఇందులో పాల్గొంటారన్నారు. దీని కోసం పాఠశాల విద్యాశాఖ, ఎస్ జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) తో కలిసి పని చేస్తాయని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహిస్తారని, ఎంపికైన వారు నేరుగా రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. ఫిబ్రవరి 21 న తిరుపతిలో రాష్ట్ర స్థాయి చెస్ లీగ్ ప్రారంభం కానుందన్నారు. కేవలం ప్రతిభను గుర్తించడమే కాకుండా, ఎంపికైన క్రీడాకారులకు భవిష్యత్తులో కోనేరు హంపి, పి.వి. సింధు వంటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేలా ప్రత్యేక శిక్షణ, మార్గదర్శకత్వం కల్పించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ లీగ్ ద్వారా విభిన్న క్రీడల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారిని వెలికితీసే ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశు తోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పరిశుద్ధ పేతురు లూథరన్ దేవాలయ విస్తరణ ప్రతిష్ఠ ఆరాధన





**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** పరిశుద్ధ పేతురు లూథరన్ దేవాలయ విస్తరణ ప్రతిష్ఠ ఆరాధన నల్లపాడు ప్యారిస్ నందు ఘనంగా జరిగింది. ఆంధ్ర సౌవార్తిక లూథరన్ సంఘము అతిపురాతమైన సంఘము గా నిలచి ఘన చరిత్ర ఉన్న ఈ దేవాలయ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రెవ. డాక్టర్. ఎస్.జే. బాబురావు (సెంట్రల్ గుంటూరు సీనెడ్ బిషప్) హాజరయ్యి దైవ సందేశాన్ని అందించారు. ఫాదర్ క్రిస్టియన్ హయ్యర్ మన రాష్ట్రంలో వేసిన సువార్త జీజాలు (విత్తనాలు) ద్వారా ఈనాటి క్రైస్తవ సంఘము యొక్క వైభవానికి కారణము (రాష్ట్రము మొత్తము). విద్య, వైద్యము, ఆరోగ్యము ఇవన్నీ ఆనాడు తాము త్యాగము చేసిన కారణము వలన మనము అనుభవిస్తున్నాము. ఇవన్ని వారి కృషి త్యాగానికి నిదర్శనాలు. ఇందులో ప్రధానంగా ఫాదర్ హయ్యర్ గారు మన నల్లపాడులో పరిశుద్ధ పేతురు లూథరన్ దేవాయలం సంఘ స్థాపకులు. ఇంత గొప్ప సంఘం యొక్క అభివృద్ధి కొరకు, ఐకృత కొరకు అందరం కలిసి మన సంఘ అభివృద్ధికి పాటుపడదామని బాబురావు పేర్కొన్నారు. రెవ చేబ్రోలు రవి (స్థానిక సంఘకాపరి) మాట్లాడుతూ మన సంఘం ఐక్యతతో ఉండాలని ఐక్యతను కాపాడుకుందామని చెప్పారు. మన సంఘ అభివృద్ధికి ప్రభువు కృప మన అందరికి తోడై ఉండునుగాక అని పేర్కొన్నారు. రెవ బి సూర్య ప్రకాష్ , రెవ. జి. సురేష్ , రెవ. ప్రభాకర్, రెవ. కె. ప్రసన్న, రెవ. బి. మురళీ తదితర సంఘ దైవజనులు దైవ సందేశాలను అందిస్తూ సంఘ సభ్యుల ఐక్యత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమములో దాతలు దుగ్గింపూడి యోగేశ్వరరెడ్డి కి, దుగ్గింపూడి కిషోర్ రెడ్డి కి సంఘస్తులు సన్మానించినారు. ఈ కార్యక్రమములో వివిధ సంఘాల పాస్టర్లు, సంఘస్తులు అన్నదాన కార్యక్రమములో పాల్గొన్నారు. యేసు క్రీస్తు దేవుని ఆశీస్సులతో ప్రజలాందరికి మంచి జరగాలని ప్రపంచ శాంతి కలగానన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామిస్వామి కళ్యాణోత్సవం



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని వేమవరం లో వేంచేసియున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణోత్సవము మహాశివరాత్రి పురస్కరించుకుని ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణ క్రతువులో విఘ్నేశ్వర పూజ పుణ్యాహావాచనం రక్షాబంధన మధుపర్కం కన్యాదానం యజ్ఞోపవీతం జిలకరబెల్లం మాంగళ్య ధారణ అక్షతారోపణం బ్రహ్మముడితో స్వామి వారి కళ్యాణాన్ని గ్రామ పురోహితులు జానపాటి సీతారామశర్మ వేద మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు కాలజ్ఞాని అయిన వీరబ్రహ్మేంద్రస్వామి నామస్మరణతో దేవాలయం మారు మోగింది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు అన్నప్రసాదం ను స్వీకరించారు ఈ కార్యక్రమములో దేవాలయం అభివృద్ధి కమిటీ గ్రామ భక్తులు ఆలయ అర్చకులు బ్రాహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గ మల్లేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో శానిటైజేషన్ పనులను పరిశీలించిన ఎంపీడీవో విష్ణు చిరంజీవి



**మాచవరం , మేజర్ న్యూస్:** మాచవరం మండలం మొర్జంపాడు లోని బుగ్గ మల్లేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శానిటైజేషన్ పనులను ఎంపీడీవో విష్ణు చిరంజీవి పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించామన్నారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎంపీడీవో విష్ణు చిరంజీవి ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు ఉచిత మజ్జిగ ను పంపిణీ చేశారు అలాగే పారిశుద్ధ్య కార్మికులచే ఎప్పటికప్పుడు దేవస్థాన ప్రాంగణంలో పరిశుభ్రం చేయించారు అలాగే దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రక్రియలతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి భక్తులకు వాహన సౌకర్య మార్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ లక్ష్మయ్య, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ వైసీపీ నాయకుడు చిన్న సాంబయ్య మృతి



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం మొర్జంపాడు గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకుడు గతంలో ఎంపీటీసీగా పనిచేసిన అడక చిన్న సాంబయ్య అనారోగ్య కారణాలతో సోమవారం మృతి చెందాడు. అడక చిన సాంబయ్య భౌతిక గాయానికి పిడుగురాళ్ల జడ్పిటిసి జంగా కోటయ్య పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మాచవరం మండలం వైసీపీ నాయకులు జెడ్పిటిసి శివ యాదవ్ మండల వైసీపీ కన్వీనర్ మద్దు ప్రసాద్ మాజీ సొసైటీ అధ్యక్షులు అంబటి కోటయ్య ,దారం లచ్చిరెడ్డి షేక్ మాబు వలి ఇంకా పలు గ్రామాల వైసీపీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నసాంబయ్యకు పూల మాలలు వేసినివాళులర్పించారు .వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నేటి నుండి ప్రారంభం కానున్న ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ

**– ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల పురుష అభ్యర్థులకు అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ**

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ సోమవారం అర్ధరాత్రి 12 గంటల నుంచి ప్రారంభం కానుంది. ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ ఫిబ్రవరి 27వ తేదీ వరకు జరుగుతుంది. నాగార్జున విశ్వవిద్యాలయంలో ఉన్న 4 వందల మీటర్ల సింథటిక్ ట్రాక్ సిద్ధం చేశారు. ఎంపిక ప్రక్రియ రాత్రి సమయంలోనే చేపట్టనున్నందున ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేశారు. శారీరక కొలతల పరీక్షలు, వైద్య పరీక్షలకు ఇండోర్ బాడ్మింటన్, జిమ్ భవనాలను సిద్ధం చేశారు. సింథటిక్ ట్రాక్ కు ఆనుకుని శారీరక ధారుడ్య పరీక్షలు, డ్రగ్ పరీక్షలు, అభ్యర్థుల హాజరు, వేచి ఉండు స్థలం, మొబైల్ టాయిలెట్స్ తదితర అవసరమైన ఏర్పాట్లు చేశారు. వైద్య శిబిరాలు, అంబులెన్స్ లు అందుబాటులో పెట్టారు. అత్యవసర మందులు, అత్యవసర సమయంలో అధునాతన వైద్య సేవలు అందుటకు అంబులెన్సులు ఏర్పాటుతో పాటు హృద్రోగ నిపుణులు, ఎముకల నిపుణులను సిద్ధంగా చేశారు. లాబ్ టెక్నీషియన్ సేవలు కూడా అందుబాటులో ఉంచుతున్నారు. పారిశుధ్య నిర్వహణకు తగిన సిబ్బందిని ఏర్పాటు చేశారు. ముందస్తు చర్యగా అగ్నిమాపక శకటాలు సిద్ధంగా పెట్టారు. పోలీస్ బందోబస్తు, అవసరమైన చోట బారికేడింగ్ ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పురుష అభ్యర్థులకు నిర్దేశించిన ర్యాలీ అని ఆర్మీ రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నల్ రజత్ సువర్ణ చెప్పారు . మొత్తం 8,598 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారని అన్నారు. అభ్యర్థులు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లరికల్/ స్టోర్ కీపర్, ట్రేడ్స్ మెన్ తదితర విభాగాలలో 10వ తరగతి, 8వ తరగతి విభాగాలలో అగ్నివీర్ రిక్రూట్మెంట్ జరుగుతుందని చెప్పారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ వివిధ దశలలో జరుగుతుందని చెప్పారు. మొదటగా నాగార్జున విశ్వవిద్యాలయంలో గల సింథటిక్ ట్రాక్ పై 1.60 కిలో మీటర్ల పరుగు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాత్రి 2 నుండి ఉదయం 5 గంటల వరకు పరుగు పరీక్షలు జరుగుతాయని, ఈ సమయంలో అంతరాయం లేని విద్యుత్ అవశ్యం అన్నారు. అభ్యర్థులు స్పైక్ షూ లేదా కనీసం సాధారణ షూ ధరించడం మంచిదని కోరారు. తరువాత శారీరక పరీక్షలలో భాగంగా పుల్ అప్స్, జిగ్ జాగ్, 9 అడుగుల లాంగ్ జంప్ తదితర అంశాలలో పరీక్షించి అందులో ఎంపికైన వారికి ఎత్తు, బరువు తదితర శారీరక కొలతల పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అందులో ఎంపికైన వారికి పేరాగ్రాఫ్ రాయించడం జరుగుతుందన్నారు. అనంతరం డ్రగ్ పరీక్షలు, మెడికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అభ్యర్థులు వారికి నిర్దేశించిన సమయంలో రిక్రూట్మెంట్ ప్రదేశానికి చేరుకోవాలని చెప్పారు. పరుగు ప్రక్రియ అర్ధ రాత్రి 12 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. అభ్యర్థుల శరీరంపై ఎక్కడా ఐదు సెంటిమీటర్లు మించి టాటూలు ఉండరాదని, అయితే గిరిజన తెగలకు మాత్రం వారి ఆచారాల మేరకు వెసులుబాటు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. తుది పరీక్షలలోఎంపికైన అభ్యర్థులకు రెండు, మూడు నెలల తర్వాత సులభ మెడికల్ పరీక్షలు నిర్వహించి, నియామకం చేయడం జరుగుతుందని చెప్పారు. ఎంపికైన అభ్యర్థులకు వారు రిజిస్టర్ చేసుకున్న ఇ – మెయిల్ కు నియామక ఉత్తర్వులు పంపించడం జరుగుతుందన్నారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారిని సమన్వయ అధికారిగా నియమించారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆర్మీ అధికారులతో కలిసి సోమవారం అర్ధరాత్రి లాంఛనంగా ప్రారంభించనున్నారు.

## కనుల పండువగా స్వామివార్ల గ్రామోత్సవం

**–ఘనంగా శ్రీ కాశీఅన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామివార్ల కళ్యాణ మహోత్సవం**

**–విచిత్ర వేషధారణలు, కేరళ డప్పు వాయిద్యాలు ప్రత్యేకాకర్షణ**











**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఎంటీఎంసీ పరిధిలోని యర్రబాలెంలో వేంచేసియున్న శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామివారి దేవస్థానంలో ఆదివారం అర్ధరాత్రి శ్రీ స్వామివార్ల కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. అలాగే సోమవారం రాత్రి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. సుమారు 300 సంవత్సరాల చరిత్ర గల శ్రీ కాశీఅన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానానికి ఇటీవల చైర్ పర్సన్ గా నియమితులైన నాయుడు నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో గ్రామపెద్దల పర్యవేక్షణలో స్వామి కల్యాణమహోత్సవం కనులపండువగా జరగ్గా, గ్రామోత్సవం కోలాహలంగా కొనసాగింది. ప్రత్యేకించి ఇంతకుముందెన్నడూ లేనిరీతిలో యర్రబాలెంలో స్వామివారి గ్రామోత్సవం నభూతో నభవిష్యత్ అన్నరీతిలో సాగింది. మంగళగిరి ఎమ్మెల్యే, రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రోత్సాహంతో స్వామివార్ల కల్యాణం, అలాగే గ్రామోత్సవం కొనసాగింది. గ్రామోత్సవంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ చిత్రపటాలను ధరించి చూడముచ్చటగా కళాకారులు చేసిన నృత్యప్రదర్శన హైలైట్ గా నిలిచింది. దీనికితోడు కళాకారుల కేరళ డప్పు వాయిద్యం, విచిత్ర వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యర్రబాలెం సెంటర్లో చిన్నారుల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. తొలుత ప్రత్యేకంగా తీర్చిదిద్దిన ట్రాక్టర్ పై స్వామివార్ల ఉత్సవమూర్తులకు ఆలయ అర్చకులు నాగమల్లేశ్వరరావు, అర్చక బృందం పూజలు నిర్వహించారు. దేవస్థానం చైర్ పర్సన్ నాయుడు నాగేశ్వరమ్మ, గ్రామపెద్దలు ప్రత్యేక పూజల్లో పాల్గొనగా గ్రామోత్సవం ప్రారంభమై పురవీధుల్లో కొనసాగింది. ఆయా ప్రాంతాల్లో పెద్దసంఖ్యలో మహిళాభక్తులు స్వామివార్లకు టెంకాయలు సమర్పించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. పెద్దయెత్తున ప్రసాద వితరణచేశారు.

## సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలి ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర– స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. సీఎం చంద్రబాబు నాయుడు వినుకొండ విచ్చేస్తున్న సందర్భంగా తగిన ఏర్పాట్లు చేయాలని, నరసరావుపేట రోడ్డులోని ఎన్ఎస్పి గ్రౌండ్ లో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. అనంతరం వినుకొండ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించనున్నారని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఏరియా ఆసుపత్రుల కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసూన, ఆర్డీవో మధులత లతోపాటు, మున్సిపల్ చైర్ పర్సన్, షేక్ దస్తగిరి షకీలా, రన్నబ్, ఇజ జూశీశ్రీఅఎవ, మున్సిపల్,మెడికల్, ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్ర బడ్జెట్ గత ప్రభుత్వానికి చెంప దెబ్బ : ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

**తెనాలి మేజర్ న్యూస్ :** సంక్షేమ అభివృద్ధి పేరుతో లక్షల కోట్లు అప్పులు మిగిల్చిన గత వైసిపి ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గత పాలకులకు చెంపదెబ్బ లాంటిదని శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రూ. 3.32 వేల కోట్ల ఆర్థిక క్రమశిక్షణ కలిగిన బడ్జెట్ ను కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ప్రజావ్యవస్థను గాడిలో పెట్టే సంజీవని ఈ బడ్జెట్ అని ఆయన అన్నారు. మూలధన వ్యయంనకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా బడ్జెట్ ను రూపొందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని అన్నారు. వ్యవసాయం సాగునీరు, వైద్యం, విద్య, వంటి అన్ని రంగాలకు పెద్దపీట వేస్తూ విజన్ 2047 లక్ష్యంగా ప్రభుత్వం బడ్జెట్ ని రూపొందించిందని తెలిపారు. గత ప్రభుత్వం కేంద్రం నుండి రావలసిన నిధులను సక్రమంగా వినియోగించకుండా ప్రజాధనాన్ని ఇతర అవసరాలకు తరలించి వ్యవస్థను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని రంగాలకు ప్రాధాన్యతనిస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులను సక్రమంగా ఉపయోగించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని అన్నారు. అర్హులందరికీ పెన్షన్లు అందించడంతో పాటు విద్యుత్ రంగానికి ప్రత్యేకత ప్రాధాన్య ఇచ్చి ట్రూ అప్ చార్జీలను ట్రూ డౌన్ గా చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని అన్నారు. బీసీలకు



మైనార్టీలకు రైతులకు అవసరమైన అన్ని అవసరాలకు అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో గంజాయి లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడంతో పాటు, మౌలిక వసతుల కల్పనకు స్కిల్ డెవలప్మెంట్ కు రూ. 1200 కోట్ల కేటాయించడం హర్షనీయమన్నారు. గత ప్రభుత్వ విధానాలకు భయపడి పారిపోయిన పరిశ్రమలను తిరిగి తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ లో గూగుల్ సెంటర్ వంటివి ఏర్పాటు చేయటం అందుకు నిదర్శనమని అన్నారు. ప్రతి కుటుంబాన్ని ఆర్థిక బలోపేతం చేయటం ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మహమ్మద్ కుద్దూస్, జొన్నాదుల మహేష్, బోయపాటి అరుణ, అన్నం పిన్నారావు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.